

రమణీయం.. రథోత్సవం

బ్రహ్మంగారిమఠంలో శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి బ్రహ్మరథోత్సవం గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తజనంతో మఠం కిక్కిరిసింది. -10లో



సుగవాసికి కన్నీటి వీడ్కోలు

రాజకీయ దిగ్గజం సుగవాసి పాలకొండ్రాయుడు పార్థివదేహానికి ప్రభుత్వం తరపున అధికారిక లాంఛనాలతో గురువారం అంత్యక్రియలు నిర్వహించారు. -10లో

మదనపల్లె : టమాటా ధరలు (10 కిలోలు)

	కనిష్టం	గరిష్టం
మొదటిరకం	రూ.80	రూ.92
రెండోరకం	రూ.60	రూ.70

మార్కెట్‌కు వచ్చిన మొత్తం సరుకు : 582 మెట్రిక్ టన్నులు



ఎంత నష్టం.. ఎంత కష్టం

14 బోర్లు వేసినా..



నా పేరు నాగిరెడ్డి. మాది రామాపురం మండలం హసనాపురం పంచాయతీ ఎర్రంగివాండ్లపల్లె గ్రామం. నాకు ఐదు ఎకరాల మామిడి తోట, రెండు ఎకరాల నిమ్మ తోట ఉంది. వేసవి ప్రారంభమైనప్పటి నుంచి నీటి సమస్య ఏర్పడింది. సుమారు 14 బోర్లను వేశాను. రూ.10 లక్షలకు పైగా ఖర్చు చేశా. కానీ చుక్క నీరు పడలేదు.

ఒక్కో ట్యాంకరుకు రూ.600



నా పేరు టి.నాగరాజు. మాది చిన్నమండెం మండలంలోని జల్లావాండ్లపల్లె. నాకున్న మూడు ఎకరాల భూమిలో 250 మామిడి చెట్లు సాగులో ఉన్నాయి. ఇంత వరకు పక్కనున్న రైతుల బోరు ద్వారా చెట్లను సంరక్షించుకున్నా. ఈ వారం నుంచి రోజులో ఒక్కొక్క ట్యాంకరుకు రూ.500–600 వెచ్చించి చెట్లకు నీరు పడుతున్నా.

నష్టపరిహారం ఇవ్వాలి



వర్షాభావం కారణంగా ఎండిపోతున్న మామిడి, ఇతర పండ్ల తోటల చెట్లకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలి. అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా నెలకొన్న వర్షాభావ పరిస్థితుల కారణంగా రాయచోటి, లక్కిరెడ్డిపల్లె ప్రాంతంలో మామిడి చెట్లు ఎక్కువగా ఉండిపోయాయి.

– బాలకృష్ణారెడ్డి. రైతు సంఘం ఏరియా కార్యదర్శి, రాయచోటి



ఎండిపోతున్న మామిడి చెట్లు

- అడుగంటుతున్న భూగర్భ జలాలు
- ఎండిపోతున్న మామిడి చెట్లు
- సంరక్షించుకునేందుకు రైతులు పాట్లు
- ట్యాంకర్ల ద్వారా నీరు పడుతున్న వైనం



సాక్షి రాయచోటి: ఆరుగాలం శ్రమించి పంటలు పండించే అన్నదాతకు కష్టకాలం వెంటాడుతోంది. ఎన్నో ఆశలతో.. ఎన్నో ప్రయాసలతో వ్యవసాయంలో ముందడుగు వేయాలని చేసే కృషికి ఫలితం ఆశించిన స్థాయిలో ఉండటం లేదు. పండ్ల తోటల రైతులతోపాటు సాధారణ పంటలను సాగు చేసే రైతులు కూడా సమస్యలు సుడిగుండంలో చిక్కుకుపోతున్నారు. ఏది సాగు చేసినా పంట చేతికి వచ్చే వరకు నమ్మకం లేని పరిస్థితులు కనిపిస్తున్నాయి. విపత్కర పరిస్థితుల్లో ఆదుకోవాల్సిన సర్కారు మిన్నకుండిపోతోంది. సరైన సమయంలో అందించాల్సిన పెట్టుబడి భరోసా లాంటి సాయాలు అందించకపోవడంతో అన్నదాత కుంగిపోతున్నాడు. అన్నమయ్య జిల్లాలో ప్రధానంగా మామిడి సాగు అధికం. వేసవిలో భానుడి ప్రభావంతో ఎక్కడికక్కడ బోరు బావులు ఎండిపోతున్నాయి. భూగర్భ జలాలు రోజురోజుకు తగ్గిపోతున్నాయి. దిగుబడి సంగతి దేవుడెరుగు చెట్లను కాపాడుకుంటే చాలన్న కోవలో రైతన్నలు పడుతున్న కష్టం.. నష్టం అంతా ఇంతా కాదు.

వెయ్యి అడుగులు బోర్లు వేస్తున్నా..

అన్నమయ్య జిల్లాలో భానుడు ప్రభావంతో ఉష్ణోగ్రలు 42 నుంచి 44 డిగ్రీల వరకు నమోదవుతున్నాయి. దీంతో బోరుబావుల్లో నీరు సైతం తగ్గిపోతోంది. ప్రస్తుతం తోటల్లో రెండు ఇంచుల నీరు వచ్చే బోరు బావుల్లో పది రోజుల్లోనే వేసవి ప్రభావంతో ఒక ఇంచుకు పడిపోతున్న పరిస్థితులు కళ్ల ముందే కనిపిస్తున్నాయి. జిల్లాలోని రాయచోటి చుట్టుపక్కల గల చెరువులు, కుంటలు ఎండిపోయాయి. బావుల్లో సైతం నీటి మట్టం తగ్గిపోయింది. బోరు బావుల్లోనూ అదే పరిస్థితి. రాయచోటి ప్రాంతంలో పలువురు రైతులు చెట్లను కాపాడుకునే క్రమంలో.. 800 నుంచి 1000 అడుగుల వరకు బోరు ద్వారా డ్రిల్ చేస్తున్నా నీటి చెమ్మ కనిపించకపోవడం ఆందోళన కలిగించే పరిణామం. ఇలాంటి పరిస్థితుల్లో చెట్లను కాపాడుకునేందుకు అన్నదాత చేస్తున్న భగీరథ ప్రయత్నం పూర్తి స్థాయిలో ఫలితాలు ఇవ్వడం లేదు.

మామిడికి ట్యాంకర్లతో నీరు

అన్నమయ్య జిల్లాలో సుమారు 37 వేల హెక్టార్లలో మామిడి తోటలు సాగులో ఉన్నాయి. అనేక మంది రైతులు ప్రస్తుతం పంట చేతికొచ్చిన దశలో నీరు సరిగా అందకపోవడంతో పడరాని కష్టాలు పడుతున్నారు. దిగుబడిని తీసుకోవడానికి ఎలాగోలా పక్క రైతుల బోర్ల ద్వారా నీటిని అందించే వారు కొందరైతే, మరికొందరు ట్యాంకర్ల ద్వారా అందిస్తూ అగచాట్లు పడుతున్నారు. రాయచోటి నియోజకవర్గంలోని లక్కిరెడ్డిపల్లె, చిన్నమండెం, సంబేపల్లె, గాలివీడు, రామాపురం మండలాల్లోని అనేక గ్రామాల్లో ట్యాంకర్లతో రైతులు నీటిని అందిస్తున్నారు. ఒక్కొక్క ట్రిప్పునకు రూ. 500–600 వెచ్చించి చెట్లను నీటి తడుల ద్వారా కాపాడుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. వేసవి నేపథ్యంలో సమస్య తీవ్ర రూపం దాల్చడంతో ఏం చేయాలో తెలియక కనీసం చెట్లను కాపాడుకుంటే.. ఈరోజు కాకపోతే రేపైనా బయటపడవచ్చన్న ఆలోచనతో రైతులు ఉన్నారు. ఏది ఏమైనా మండు వేసవిలో మామిడి రైతులు పడుతున్న కష్టం ప్రతి ఒక్కరినీ కదిలిస్తోంది.



రాయచోటి రింగ్ రోడ్డు సమీపంలో మామిడి చెట్లకు నీరు తోలేందుకు సిద్ధంగా ఉన్న ట్యాంకర్లు



ప్రజాస్వామ్యంలో భావ ప్రకటన స్వేచ్ఛతోపాటు ప్రభుత్వ తప్పులు ఎత్తిచూపే అధికారం పత్రికలకు ఉంటుంది. ఒప్పును తప్పుగా వేస్తే.. లేనిది ఉన్నట్లుగా చూపితే ఆయా మీడియా సంస్థల ద్వారా ఖండించడం, లీగల్ నోటీసులు పంపడం జరుగుతుంది. కానీ అందుకు విరుద్ధంగా కూటమి సర్కార్‌పై ఉన్నది ఉన్నట్లు ప్రచురించడంతో సర్కార్ కక్ష గట్టింది. ఎన్నికలకు ముందు ఎన్నో హామీలు ఇచ్చి అమలు చేయకపోవడంతో ప్రజల పక్షాన పోరాడుతున్న 'సాక్షి'కి ప్రభుత్వం సంకెళ్లు వేయాలని చూస్తోంది. ఈ నేపథ్యంలో సాక్షి ఎడిటర్ ధనుంజయరెడ్డిని భయపెట్టడమే లక్ష్యంగా పోలీసులచే ఇంటిని ముట్టడించడంపై ప్రజాస్వామ్య వాదులు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. –సాక్షి రాయచోటి

కాలం ఒకేలా ఉండదని గుర్తుపెట్టుకో



కాలం ఒకే లాగా ఉండదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుర్తుపెట్టుకొని పరిపాలన సాగించాలి. కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. సాక్షి ఎడిటర్ మీద కూడా పోలీసులను చంద్రబాబు ప్రయోగించడం దుర్మార్గమైన చర్య.

–కొరముట్ల శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే

గర్హనీయం



కార్డన్ సెర్చ్ పేరుతో పోలీసులు సాక్షి దినపత్రిక ఎడిటర్ ఆర్. ధనుంజయరెడ్డి ఇంటిలో తనిఖీలు చేసిన తీరు గర్హనీయం. పాత్రికేయులను భయపెట్టడానికి మాత్రమే పోలీసులు ఇలాంటి చర్యలకు పూనుకుంటున్నట్లు భావిస్తున్నాం.

– సీనియర్ జర్నలిస్ట్ వై.నాగిరెడ్డి, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర మాజీ నేత

పోరాటం ఉధృతం చేస్తాం



నిజాలను నిర్భయంగా రాస్తున్న 'సాక్షి' ఎడిటర్ ధనుంజయరెడ్డిపై ప్రభుత్వం కక్షకట్టి అక్రమంగా కేసులో ఇరికించే ప్రయత్నం చేయడం తగదు. ప్రభుత్వం కక్షపూరిత విధానాన్ని వీడకుంటే ఏపీడబ్ల్యూజే తరపున పోరాటాలను ఉధృతం చేస్తాం.

–బచోటి భాస్కర్, ఏపీడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షుడు, రాజంపేట

నిష్పక్షపాతంగా వ్యవహరించాలి



సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయరెడ్డికి ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా పోలీసులు ఆయన ఇంటిపై ఒక్కసారిగా దాడి చేసి సోదాలు చేయడం దారుణం. వారి కుటుంబ సభ్యులను ఆందోళనకు గురి చేయడం సరి కాదు. పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి.

– పందుగోల మణి, జిల్లా అధ్యక్షుడు, టీకేఎంయూ

హేయం



సాక్షి ఎడిటర్ ధనుంజయరెడ్డి ఇంట్లో పోలీసులు నోటీసులు లేకుండా దాడులు చేయడం దారుణం. ఆయన కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురి చేయడం హేయం.

– శివప్రసాద్, బాస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, మదనపల్లె

తీవ్రంగా ఖండిస్తున్నాం



ప్రభుత్వ వైఫల్యాలను మీడియా వెలుగులోకి తెస్తే.. కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం పత్రికా స్వేచ్ఛపై జరిగిన దాడి. పోలీసులు రాజ్యాంగబద్ధంగా నడుచుకోవాలి. దీన్ని మేం ఖండిస్తున్నాం.

– గౌతమ్‌కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు, బీఎస్పీ

రెడ్‌బుక్ పాలనతో పత్రికా స్వేచ్ఛకు విఘాతం

ఓబులవారిపల్లె: తెలుగుదేశం ప్రభుత్వం చేస్తున్న రెడ్‌బుక్ పాలనతో పత్రికా స్వేచ్ఛకు విఘాతం కలుగుతోందని పాత్రికేయులు అన్నారు. సాక్షి దినపత్రిక ఎడిటర్ ఆర్.ధనుంజయరెడ్డి ఇంట్లో పోలీసులు సోదాలు చేయడంపై వారు నిరసన తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం బయట రైల్వేకోడూరు నియోజకవర్గ సాక్షి విలేకరుల బృందం నల్ల బ్యాడ్జీలు ధరించి ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కథనాలు రాస్తున్నారన్న కక్షతో.. సాక్షి పత్రిక ఎడిటర్ ఆర్.ధనుంజయరెడ్డి ఇంటికి పోలీసులను పంపించి సోదాలు చేయించడం తగదన్నారు. రాష్ట్రంలో పత్రికా స్వేచ్ఛ గొంతును ప్రభుత్వం నలిపేస్తోందని విమర్శించారు. అనంతరం తహసీల్దార్ శ్రీధర్‌రావుకు వారు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైల్వేకోడూరు సాక్షి ఆర్‌సీ ఇన్‌చార్జి సయ్యద్ మౌలా బాషా, విలేకరులు రైల్వేకోడూరు అర్బన్ మల్లికార్జునశర్మ, పుల్లంపేట శంకర్‌రెడ్డి, పెనగలూరు గంగాద్రి తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్ శ్రీధర్ రావుకు వినతిపత్రం అందజేస్తున్న విలేకరులు

న్యూస్‌రీల్

పింఛా ప్రాజెక్టుకు వరదనీరు

సుండుపల్లె: ఇటీవల కురిసిన వర్షాలతో పింఛా ప్రాజెక్టులోకి వరదనీరు చేరింది. గురువారం సాయంత్రానికి 126 క్యూసెక్కుల నీరు వచ్చిందని నీటి పారుదల శాఖ ఏఈఈ నాగేంద్ర నాయక్ తెలిపారు. ప్రస్తుతం 987.20 అడుగులు, 124.34 ఎంసీఎఫ్‌టీల నీటి నిల్వ ఉందని ఆయన పేర్కొన్నారు. ఇన్‌ఫ్లో 126 క్యూసెక్కులు ఉండగా.. ఎల్‌కేజీలో మూడు క్యూసెక్కులు, కుడికాలువకు 4 క్యూసెక్కులు విడుదల అవుతున్నట్లు వివరించారు.




పింఛా ప్రాజెక్టులో చేరుతున్న వరదనీరు

ఒబెరాయ్ పర్యటన ఏర్పాట్ల పరిశీలన

బి.కొత్తకోట: మండలంలోని హార్సిలీహిల్స్‌కు ఒబెరాయ్ హోటల్ సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ అర్జున్ ఒబెరాయ్ శుక్రవారం వస్తుండటంతో.. మదనపల్లె సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్ గురువారం ఏర్పాట్లను పరిశీలించారు. కొండపై ఒబెరాయ్ సంస్థకు 20.53 ఎకరాల భూమిని గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కేటాయించింది. దీన్ని పరిశీలించేందుకు ఆయన వస్తుండగా సంబంధిత ఏర్పాట్లలో భాగంగా పరిశీలనలు జరిపారు. ఏ ప్రాంతాలను ఆయన సందర్శించాలి, అక్కడి పరిస్థితులను వివరించడం, ఇక్కడి వాతావరణ పరిస్థితులు, ప్రకృతి అందాలను వివరించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. సబ్‌కలెక్టర్ వెంట తహసీల్దార్ మొహమ్మద్ అజారుద్దీన్, టూరిజం మేనేజర్ నేదురుమల్లి సాల్వీన్‌రెడ్డి, ఆర్ఐ వీరాంజనేయులు, సర్వేయర్ ముబారక్ ఉన్నారు.

త్వరలోనే ఉపాధి కూలి జమ



కూలీలతో మాట్లాడుతున్న పీడీ వెంకటరత్నం

చిన్నమండెం: త్వరలోనే ఉపాధి కూలీలకు నగదు వారి ఖాతాలలో జమ అవుతుందని ఉపాధి హామీ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ టి.వెంకటరత్నం పేర్కొన్నారు. మండల పరిధిలోని దేవగుడిపల్లె వద్ద జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన గురువారం పరిశీలించారు. అనంతరం తిరిగి వస్తుండగా.. తన వాహనాన్ని నడిరోడ్డుపైనే ఆపి ఉపాధి కూలీలతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూలి నగదు త్వరగా తమ ఖాతాలోకి జమ చేయాలని వారు విన్నవించారు.

సప్లిమెంటరీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

రాయచోటి: ఇంటర్మీడియెట్ సప్లిమెంటరీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి కె.మధుసూదన్ రావు తెలిపారు. గురువారం ఉదయం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో ఇంటర్మీడియెట్ జిల్లా విద్యాశాఖ కమిటీ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 12 నుంచి 20వ తేదీ వరకు 37 పరీక్షా కేంద్రాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొత్తం 13978 మంది విద్యార్థులు హాజరవుతారని పేర్కొన్నారు. ఉదయం, మధ్యాహ్నం రెండు పూటలా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు వివరించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ప్రశ్నా పత్రాలను భద్రపరిచిన స్టోరేజ్ పాయింట్ల వద్ద కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని సూచించారు. పరిసర ప్రాంతాలలో జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని, 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలన్నారు. సమావేశంలో జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాశాఖ అధికారి డీఈఓ, పోలీసు, రెవెన్యూ, ఆర్టీసీ, మెడికల్, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న డీఆర్‌ఓ మధుసూదన్ రావు

రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు



అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న కలెక్టర్ శ్రీధర్

జిల్లా కలెక్టర్ ఛామకూరి శ్రీధర్

రాయచోటి: రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఛామకూరి శ్రీధర్ ఆదేశించారు. గురువారం రాయచోటి కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్సు హాల్‌లో ఆర్‌అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి రహదారుల భద్రత సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. 2023–24లో జరిగిన ఇంటిగ్రేటెడ్ రోడ్డు ప్రమాదాల డేటా విశ్లేషణ, మూడు కంటే ఎక్కువ మరణాలపై ఉమ్మడి తనిఖీ అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. 2025–26లో జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులలో బ్లాక్ స్పాట్‌లను గుర్తించి సరిదిద్దడానికి కార్యాచరణ ప్రణాళికను అమలు పరచడం, రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం, హిట్ అండ్ రన్ కేసుల బాధితులకు పరిహారం, గత రోడ్డు భద్రత సమీక్ష సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు తదితర అంశాలపై సమీక్ష చేశారు. రవాణా, పోలీసు, అనుబంధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో సబ్ కలెక్టర్లు మేఘస్వరూప్, వైఖోమ్ నదియా దేవి, ఆర్డీఓ శ్రీనివాస్, అడిషనల్ ఎస్పీ ఎం.వెంకటాద్రి, ఆర్‌అండ్‌బీ జిల్లా అధికారి సహదేవరెడ్డి, జిల్లా రవాణా అధికారి ప్రసాద్, ఎంవీఐలు, పోలీసు శాఖ అధికారులు, డీఎస్పీలు, ఎన్‌హెచ్‌ఏఐ, పంచాయతీ రాజ్, వైద్య, ఆరోగ్యం, మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



క్లుప్తంగా

జై జవాన్



జయహో భారత్ అంటూ నినాదాలు చేస్తున్న అంబేద్కర్ సేన సభ్యులు

పెద్దతిప్పసముద్రం : మండల కేంద్రంలో గురువారం భారతీయ అంబేద్కర్ సేన ఆధ్వర్యంలో జయహో భారత్ జవాన్ కార్యక్రమం నిర్వహించారు. పహల్గాం దాడికి ప్రతీకారంగా పాకిస్థాన్ ఉగ్ర మూకల స్థావరాలపై ఆపరేషన్ సిందూర పేరుతో వైమానిక దళాలు దాడులు చేసి మట్టి కరిపించిన సందర్భంగా భారత సైన్యానికి సంఘీభావం జయహో భారత్ జవాన్ అంటూ నినాదాలు చేశారు. బాస్ కేంద్ర కమిటీ సభ్యులు కేవీ రమణ, ఎంపీపీ మహమూద్, ఏఎంసీ మాజీ చైర్మన్ ఓబులేసు, మాజీ ఎంపీటీసీ సూరి, సికిందర్‌తో పాటు బాస్ నాయకులు పోతుపేట రామచంద్ర, కాట్నగల్లు రమణ, లక్ష్మీనారాయణ, కదిరప్ప, రామప్ప, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

కిరాణా దుకాణాల తనిఖీ



కిరాణ దుకాణంలో వస్తువులను పరిశీలిస్తున్న జిల్లా ఆహార భద్రతా అధికారి షమీంబాషా

సుండుపల్లె : మండల కేంద్రంలోని కిరాణా దుకాణాలను ఉమ్మడి కడప జిల్లా ఆహార భద్రతా అధికారి షమీంబాషా గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన దుకాణదారులతో మాట్లాడుతూ కిరాణా దుకాణాలలో కాలం చెల్లిన పాలు, పెరుగు, కూల్ డ్రింక్స్, ఇతర వస్తువులను అమ్మరాదని హెచ్చరించారు. ఎవరైనా కాలం చెల్లిన వస్తువులను విక్రయించినట్లు తమ దృష్టికి వస్తే సంబంధిత దుకాణంపై కేసు నమోదు చేసి కఠినచర్యలు తీసుకుంటామన్నారు.

యువకుడిపై కత్తితో దాడి

సుండుపల్లె : సురేష్‌బాబు అనే యువకుడిపై ఫారుక్ అనే వ్యక్తి కత్తితో దాడి చేసిన సంఘటన బుధవారం సాయంత్రం జరిగింది. బాధితుని వివరాల మేరకు.. మండల కేంద్రంలోని పీలేరు రోడ్డులో ప్లైవుడ్ దుకాణం నిర్వహిస్తున్న సురేష్‌బాబు బుధవారం సాయంత్రం స్థానిక బస్టాండ్ సర్కిల్‌లోని ఓ సెల్‌పాయింట్ వద్ద ఉండగా ఫారుక్ అనే వ్యక్తి కత్తితో దాడి చేశాడు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

రమణీయం.. రథోత్సవం

- భక్తజన సంద్రంగా బ్రహ్మంగారిమఠం
- కమనీయంగా ఆరాధనోత్సవాలు
- మార్మోగిన 'వీరబ్రహ్మ' నామస్మరణ



రథోత్సవంలో భారీగా పాల్గొన్న భక్తజనం

బ్రహ్మంగారిమఠం : బ్రహ్మంగారిమఠంలో గురువారం బ్రహ్మరథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తజనంతో మఠం కిక్కిరిసింది. జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన గురుపూజోత్సవాలు కనుల పండువగా జరుగుతున్నాయి. ఐదో రోజున ఉదయం గుడి ఉత్సవం కమనీయంగా జరిగింది. స్వామి, అమ్మవారి ఉత్సవమూర్తులను పీఠంపై ఆశీనులను చేసి, ఊరేగింపు చేశారు. ఈ ఉత్సవానికి ప్రకాశం జిల్లా చీరాలలోని విశ్వబ్రాహ్మ ఇండస్ట్రీస్‌కు చెందిన తుర్లపాటి సాంబశివారావు, ఆయన సతీమణి పద్మావతి ఉభయదారులుగా వ్యవహరించారు. మధ్యాహ్నం మహా నైవేద్య కార్యక్రమం నిర్వహించారు.

రథానికి ప్రత్యేక పూజలు

సాయంత్రం బ్రహ్మరథోత్సవం కమనీయంగా నిర్వహించారు. ముందుగా రథానికి మఠం పూర్వపు మఠాధిపతులు శ్రీ వీరభోగవసంత వెంకటేశ్వరస్వామి కుమారులు శ్రీ వెంకటాద్రిస్వామి, వీరభద్రయ్యస్వామి, గోవిందస్వామి, వీరంబొట్లయ్యస్వామి, దత్తాత్రేయస్వామి, వరదరాజస్వామితోపాటు కుటుంబ సభ్యులు, జగన్మాత శ్రీ ఈశ్వరీదేవిమఠం మఠాధిపతులు శ్రీ వీరశివకుమారస్వామి, మఠం పెద్దాచార్యులు భద్రయ్యస్వామి, దేవస్థానం ఫిట్‌పర్సన్ శంకర్‌బాలాజీ, ఆర్డీఓ చంద్రమోహన్, ఇన్‌చార్జి తహసీల్దార్ రాజసింహ నరేంద్ర, ఇన్‌చార్జి ఎంపీడీఓ వీరకిశోర్ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ డీసీ గురుప్రసాద్, ఏసీ మల్లికార్జున, ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి, స్థానిక సర్పంచ్ ఎత్తపు సుదర్శన్ రెడ్డి, టీడీపీ నాయకులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, కానాల మల్లికార్జునరెడ్డి, ఎస్ఆర్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఆలయ పూజారులు వేద మంత్రోచ్చారణ గావించారు. అనంతరం రథాన్ని కదిలించారు. 'వీరబ్రహ్మ జై గోవిందమాంబ జై'.. అంటూ భక్తులు రథాన్ని ముందుకు లాగారు. రథోత్సవం మాఢవీధుల మీదుగా ఉత్సాహ భరితంగా సాగింది. 'వీరబ్రహ్మ'నామస్మరణతో ఆ ప్రాంతం మార్మోగింది. జిల్లా నలుమూలల ఉంచే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి లక్షలాది మంది భక్తజనం తరలివచ్చారు. వీరితో మాఢవీధులు కిటకిటలాడాయి. వారు రథోత్సవాన్ని కనులారా వీక్షించి ఆనంద భరితులయ్యారు. రథం పుర వీధులో తిరిగిన తర్వాత యథా స్థానానికి చేరుకుంది. అంతకుముందు బ్రహ్మరథ నిర్మాతలు వంకమర్రి వెంకటరెడ్డి, పునఃనిర్మాణ దాతలు బూదగిరికి చెందిన రాజగోపాలాచార్యులు, రథోత్సవ తాత్కాలిక ఉభయ దాతలు కడపకు చెందిన మునగా బద్రినారాయణ, సునీత దంపతులు, అలంకరణ దాతలు కర్నూలు కొత్త బస్టాండ్ ఎదురుగా ఉన్న నందిని స్వీట్స్ బేకరికి చెందిన రేవల్లి కన్నా సోదరులకు ఘన సన్మానం చేశారు.

ఆకట్టుకున్న గజవాహనోత్సవం

రాత్రి నిర్వహించిన హరికథా కాలక్షేపం భక్తులను అలరించింది. అనంతరం గజవాహనోత్సవం నిర్వహించారు. మాతా గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి ఉత్సవమూర్తులను విశేషంగా అలంకరించి గజవాహనంపై ఆశీనులను చేశారు. పెద్దమఠం నుంచి చిన్నమఠం వరకు ఊరేగింపు చేపట్టారు. తిరిగి ఊరేగింపు పెద్దమఠం చేరుకుంది. ప్రొద్దుటూరు నియోజకవర్గం సంకటితిమ్మాయపల్లెకు చెందిన పోలు పాలేటమ్మ, సుబ్బిరెడ్డి, బాలహుసేన్‌రెడ్డి ఉభయదారులుగా వ్యవహరించారు. అన్నదానాలు, మజ్జిగ, వాటర్ ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమాలను దాతలు విరివిగా చేపట్టారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని శాఖల అధికారుల సమన్వయంతో మఠం ఫిట్ పర్సన్ శంకర్‌బాలాజీ, మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి, సిబ్బంది, స్వామి శిష్యులు ఏర్పాట్లు చేపట్టారు.



మఠంలో వీరబ్రహ్మేంద్రస్వామి రథోత్సవం



రథానికి పూజలు చేస్తున్న పూర్వపు మఠాధిపతి కుమారులు

భారీ బందోబస్తు

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. మైదుకూరు డీఎస్పీ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో అర్బన్, రూరల్ సీఐలు రమణారెడ్డి, శివశంకర్ పర్యవేక్షణలో భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు స్థానిక ఎస్ఐ శివప్రసాద్ తెలిపారు. జిల్లా నుంచి పలువురు సీఐలు, ఎస్ఐలు, ఏఎస్ఐలు, హెచ్‌సీలతోపాటు 400 మంది పోలీసులు విధుల్లో పాల్గొన్నారు.

సైనిక చర్య అభినందనీయం

నందలూరు : పాకిస్తాన్ ఉగ్రవాద స్థావరాలపై జరిపిన సైనిక చర్య అభినందనీయమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు గుజ్జుల ఈశ్వరయ్య అన్నారు. సీపీఐ అన్నమయ్య జిల్లా సమితి సమావేశం గురువారం జిల్లా కార్యవర్గ సభ్యుడు మండెం సుధీర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాకిస్తాన్ భూభాగం నుంచి ఉగ్ర కార్యకలాపాలకు తావు లేకుండా ఉండేందుకు ఉక్కుపాదం మోపేలా ఈ దాడి ఉగ్రవాదులకు ఒక సమాధానమన్నారు. అదే సమయంలో ప్రాదేశిక శాంతి, దేశ సమగ్రతను, సమైక్యతను కాపాడుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. ఆపరేషన్ కగార్ పేరుతో అమాయక గిరిజనులపైన హత్యాకాండ చేస్తున్నారని ఆయన విమర్శించారు. గిరిజన ప్రాంతలలో 400 మందిని హత్య చేయించి, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా రాక్షసానందం పొందుతున్నారని ఆరోపించారు. వెంటనే ఆపరేషన్ కగార్‌ను ఆపి మావోయిస్టులను శాంతి చర్చలకు పిలవాలన్నారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం ప్రకృతి సహజ సంపదలను, ఖనిజ నిక్షేపాలను అంబానీ, అదానీ లాంటి కార్పొరేటర్లకు దోచిపెట్టేందుకు పని చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పీఎల్ నరసింహులు, రాష్ట్ర సమితి సభ్యుడు ఎస్.వెంకటశివ, అన్నమయ్య జిల్లా సహాయ కార్యదర్శి పి.మహేష్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగిమళ్ల రంగారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పండుగల మణి, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సరోజనమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎర్రచందనం కేసులో ఇద్దరికి ఐదేళ్ల జైలు శిక్ష



ఎర్రచందనం కేసులో శిక్ష పడిన ముద్దాయిలు

రాయచోటి : ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో ఇద్దరు ముద్దాయిలకు ఐదేళ్ల కఠిన కారాగార శిక్ష, ఒక్కొక్కరికి రూ.6 లక్షలు జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు తెలిపారు. గురువారం ఈమేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. తిరుపతి జిల్లా ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు ఇచ్చిన తీర్పు ఎర్రచందనం స్మగ్లర్లకు ఒక గుణపాఠం కావాలని ఎస్పీ అభిప్రాయపడ్డారు. పీలేరు పోలీస్ స్టేషన్ పరిధిలోని జాండ్ల గ్రామం, పచ్చారమాకులపల్లి తండా దగ్గర ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులపై 2019 జూన్ 3న పీలేరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైందని తెలిపారు. ఈ కేసుపై పీలేరు ఎస్ఐ కృష్ణయ్య దర్యాప్తు చేసి సమగ్ర నివేదికను కోర్టుకు సమర్పించారన్నారు. సదరు నివేదికను తిరుపతి ఆర్ఎస్ఎస్ స్పెషల్ కోర్టు స్వీకరించి విచారణ జరిపి ముద్దాయిలకు శిక్ష విధించిందన్నారు. ముద్దాయిలు అన్నమయ్య జిల్లా, మదనపల్లి టౌన్, రంగారెడ్డి కాలనీకి చెందిన బుక్కే అమరేష్ నాయక్, మదనపల్లి మోతీ నగర్‌కు చెందిన చెన్నూరు నిరంజన్ అని తెలిపారు. అన్ని కోణాల్లో విచారించిన ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు తిరుపతి జిల్లా అడిషనల్ న్యాయమూర్తి ఏ.నరసింహమూర్తి ఇద్దరు ముద్దాయిలకు ఐదేళ్ల కఠిన కారాగార శిక్ష, ఒక్కొక్కరికి రూ. 6 లక్షలు జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారన్నారు. ముద్దాయిలకు శిక్ష పడటంలో కృషి చేసిన స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాలకృష్ణమ నాయుడు, అప్పటి దర్యాప్తు పోలీసు అధికారులను, సాక్షులను సమయానికి కోర్టుకు హాజరుపరిచిన కోర్టు అనుసంధానం హెడ్ కానిస్టేబుల్ (1382) కె.శ్రీనివాసులును జిల్లా ఎస్పీ అభినందించారు.

వివాహిత అదృశ్యం

కొండాపురం : మండల పరిధిలోని సంకేపల్లె గ్రామానికి చెందిన వివాహిత మహిళ అదృశ్యం అయినట్లు తాళ్లప్రొద్దుటూరు ఏఎస్ఐ బాసు గురువారం తెలిపారు. మండలంలోని సంకేపల్లె గ్రామానికి చెందిన దాతపురం కొండయ్య భార్య బుధవారం ఇంటిలో నుంచి వెళ్లిపోయింది. తిరిగి రాకపోవడంతో భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ తెలిపారు.

500 లీటర్ల సారా ఊట ధ్వంసం



నారమాకుల తాండాలో కార్డెన్‌సెర్చ్‌లో స్వాధీనం చేసుకున్న సారా ఊట

మదనపల్లె రూరల్ : మండలంలోని నారమాకుల తాండాలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ మధుసూదన్ రావు ఆధ్వర్యంలో గురువారం ఉదయం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. గ్రామ సరిహద్దుల్లో 500 లీటర్ల సారా ఊటను గుర్తించి ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సూపరింటెండెంట్ మాట్లాడుతూ నారమాకులతాడాలో గతంలో అత్యధికంగా సారా విక్రయాలు ఉండటంతో ఈ ప్రాంతంలో తరచూ దాడులు నిర్వహిస్తున్నామన్నారు. అక్రమంగా సారా విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కక్షతోనే సునీల్ హత్య

- మృతుడి సోదరితో అనభ్యప్రవర్తనే హత్యకు కారణం
- నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు



హత్యకేసులో నిందితుడి అరెస్టు చూపుతున్న టూటౌన్ పోలీసులు

మదనపల్లె రూరల్ : ప్రతీకార కక్షలో భాగంగానే సునీల్ హత్య జరిగినట్లు టూటౌన్ సీఐ రామచంద్ర తెలిపారు. మదనపల్లె మండలం బసినికొండ కాలనీకి చెందిన బోయపాటి బాలాంజనేయులు అలియాస్ పెద్దబాలి అలియాస్ బాల (38) అదే ప్రాంతానికి చెందిన గూండా సునీల్(24) సోదరి శశికళతో 2020లో ఇంటికి వచ్చి అసభ్యంగా ప్రవర్తించాడు. అప్పుడు అక్కడే ఉన్న సునీల్ బీరు బాటిల్‌తో బాలాంజనేయులుపై దాడి చేశాడు. ఈ ఘటనపై మదనపల్లె తాలూకా పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెంబర్.394/2020 హత్యాయత్నం కేసుగా నమోదు చేసి నిందితుడైన సునీల్‌ను అరెస్ట్ చేశారు. ఈ కేసు కోర్టులో విచారణ ముగిసి ఇటీవల కొట్టివేశారు.

ఈ క్రమంలో రెండు వారాల క్రితం బాలాంజనేయులు, మరోసారి శశికళతో అసభ్యంగా మాట్లాడటంతో సునీల్, అతడిపై దాడిచేసి కొట్టాడు. ఈ విషయం మనస్సులో ఉంచుకుని బాలాంజనేయులు, సునీల్‌పై కక్ష పెంచుకున్నాడు. అతడితో స్నేహం నటించి ఉద్దేశపూర్వకంగా తరచూ మద్యం తాగేందుకు తీసుకెళ్లేవాడు. ఎలాగైనా సునీల్‌ను చంపాలనే ఉద్దేశంతో ఈనెల 2న మద్యం తాగుదాం రమ్మంటూ పట్టణంలోని శేషప్పతోట ఎస్‌జీఆర్ కల్యాణమండపం చర్చి వెనుక వైపు చింతచెట్టు వద్దకు చేరుకున్నారు. అక్కడ సునీల్‌కు ఎక్కువ మోతాదులో మద్యం తాగించి, మత్తులోకి చేరాక పక్కనే ఉన్న బండరాయి, సిమెంట్ దిమ్మెతో తల, ముఖంపై తీవ్రంగా కొట్టి చనిపోయాడని నిర్ధారించుకున్నాక అక్కడి నుంచి పారిపోయాడు. అదేరోజు రాత్రి మృతదేహాన్ని గమనించిన స్థానికులు టూటౌన్ పోలీసులకు సమాచారం అందించడంతో ఘటనా స్థలానికి చేరుకుని మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న మృతుడి సోదరి శశికళ, బాలాంజనేయులుపై అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో క్రైమ్‌నెంబర్.74/2025గా హత్యకేసు నమోదు చేసి డీఎస్పీ మహేంద్ర ఆధ్వర్యంలో సీఐ రామచంద్ర, ఎస్ఐ రహీముల్లా కేసు దర్యాప్తు చేసి గురువారం నిందితుడైన బోయపాటి బాలాంజనేయులును అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు. నిందితుడిని రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరిచామన్నారు.

ఆలయ పాలకమండళ్లకు నోటిఫికేషన్ విడుదల

మదనపల్లె సిటీ : జిల్లాలోని ఆలయాల పాలక మండళ్లకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు దేవదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ విశ్వనాథ్ తెలిపారు. గురువారం స్థానిక బెంగళూరు రోడ్డులోని శ్రీ యోగభోగేశ్వరస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో ఏడు ఆలయాలకు దేవదాయశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు పేర్కొన్నారు. మదనపల్లె మండలం బసినికొండ గ్రామంలోని కనుమలో గంగమ్మ ఆలయం, నిమ్మనపల్లె మండలం తవళంలోని నేలమల్లేశ్వరస్వామి ఆలయం, పీలేరు మండలం దొడ్డిపల్లెలోని చెన్నకేశవస్వామి ఆలయం, పీలేరులోని రౌద్రఅంకాలమ్మ ఆలయం, కురబలకోట మండలం తెట్టు గ్రామంలోని సంతాన వేణుగోపాల స్వామి ఆలయం, రాజంపేట మండలం హతిరాలలోని శ్రీ కామాక్షి సమేత త్రితేశ్వర ఆలయం, రైల్వేకోడూరులోని శ్రీ భుజంగేశ్వరస్వామి ఆలయాల పాలకమండళ్లకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 25వతేదీలోపు జిల్లా దేవాదాయశాఖ కార్యాలయం, రాయచోటికి పంపాలన్నారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు
ప్రతి మంగళ, శుక్రవారములలో

NARAYANADRI
INSTITUTE SCIENCE AND TECHNOLOGY
Near Govt. Degree College, Rajampet - 516115, A.P. www.nistrajampet.ac.in
WALK - IN INTERVIEW
Eligible and interested candidates can send resumes for the post of Principal, Assistant professors and Associate Professors for the following departments.
send resumes to college mail id : careers.nist@gmail.com

Department	Qualification
PRINCIPAL	M.tech/PhD
CSE,ECE	B.tech/M.tech/MCA/Msc Comp
Maths, Physics, Chemistry, English	Msc/MA
Administrative Officer (AO), Accountant, Clerk	Any Degree

9989077066 Principal

WE ARE HIRING
Energetic and passionate educators with fluency in english for the following Subjects are invited to send your Resume.
OPEN POSITIONS
CBSE SCHOOL
Principal, Teachers For Mathematics, English, Biology.
JUNIOR COLLEGE
Sr. Lecturers in Physics, Chemistry, Mathematics
DEGREE COLLEGE
Computer Science, Arithmetic & Reasoning
ENGINEERING
Professors, Associate Professors, Assistant Professors in the Department of CSE, ECE, AI & DS, EEE.
Experience in the Concern field is desirable. Interested candidates may apply through e-mail.
Send Your Resume to Mail : careersvijayam@gmail.com
VIJAYAM
20-49, Beside Over Bridge, Naidu Buildings, Mittoor, Chittoor. Contact : 08572 - 230145, 230146.
Website : www.vijayam.edu.in Mail : vijayam2000@yahoo.com

సుగవాసికి కన్నీటి వీడ్కోలు

- అధికార లాంఛనాలతో అంతిమ సంస్కారాలు
- వేలాదిగా తరలివచ్చిన అభిమానులు, నాయకులు, కార్యకర్తలు

రాయచోటి : రాజంపేట మాజీ ఎంపీ, రాయచోటి మాజీ ఎమ్మెల్యే, రాజకీయ దిగ్గజం సుగవాసి పాలకొండ్రాయుడు పార్థివదేహానికి ప్రభుత్వం తరపున అధికారిక లాంఛనాలతో గురువారం అంత్యక్రియలు నిర్వహించారు. తండ్రిని కడసారి చూసి కుమార్తె, కుమారులు, అభిమానులు కన్నీరుమున్నీరుగా విలపించడం అక్కడున్న ప్రతి ఒక్కరినీ కదిలించింది. వేలాదిగా తరలివచ్చిన జనం 40 ఏళ్ల రాజకీయ జీవితాన్ని గుర్తు చేసుకుంటూ కన్నీటి పర్యంతమయ్యారు. రాయచోటి పెద్దాయనగా పిలుచుకునే పాలకొండ్రాయుడును కడసారిగా చూసేందుకు నియోజకవర్గంలోని ప్రజలతో పాటు అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి, వైఎస్ఆర్, అనంతపురం జిల్లాల నుంచి పెద్ద ఎత్తున అభిమానులు, నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు.

అంతిమయాత్ర

వేలాదిగా తరలివచ్చిన ప్రజానీకపు అశ్రునయనాల మధ్య సీనియర్ రాజకీయ నేత మాజీ, ఎమ్మెల్యే సుగవాసి పాలకొండ్రాయుడు అంతిమయాత్ర సాగింది. గాలివీడు మార్గంలోని ఆయన స్వగృహం (ప్రీతమ్ రెసిడెన్సీ) నుంచి గురువారం ఉదయం 9.30 గంటలకు అంతిమయాత్ర ప్రారంభమైంది. కదిరి రోడ్డు, హరినాథవీధి, ఆర్టీసీ బస్టాండ్, నేతాజీ సర్కిల్, ఠాణా, బండ్లపెంట, మాసాపేట, మునెప్పగారిపల్లె, పాతరాయచోటి మీదుగా గాలివీడు మార్గంలోని ప్రసాద్ థియేటర్ వరకు సాగింది. దాదాపు 5 కిలోమీటర్ల మేర సాగిన అంతిమయాత్రలో ముందు, వెనుక భాగాలలో అభిమానులు, కార్యకర్తలు జోహార్ రాయుడు అంటూ నినాదాలు చేస్తూ భాగస్వాములయ్యారు. వారి మధ్యన పెద్దాయన పార్థివదేహంతో ప్రత్యేక వాహనం కదిలింది. ప్రత్యేక వాహనంలో ఆయన ఇద్దరు కుమారులు సుబ్రమణ్యం, ప్రసాద్‌బాబులు ఇరువైపులా నిల్చున్నారు. పట్టణంలో రోడ్డు వెంట ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ బందోబస్తు నిర్వహించారు.



అంత్యక్రియల్లో గౌరవ సూచకంగా గాలిలోకి కాల్పులు జరుపుతున్న పోలీసులు



పాలకొండ్రాయుడు భౌతికకాయం వద్ద ఆయన కుమారులు సుబ్రమణ్యం, ప్రసాద్‌బాబు



సుగవాసి అంతిమయాత్రలో జనసంద్రంగా మారిన రాయచోటి వీధులు

మదనపల్లె పురపాలక సంఘము
ఆర్.ఓ.సి.నెం.1394/E1/2025 తేది.08.05.2025

ఈ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు

మదనపల్లె పురపాలక సంఘము నందు క్రింద తెలిపిన పనులకు గాను ఈ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు ఆహ్వానించడమైనది.

వ. నెం.	నిధులు	టెండర్ ఐ.డి.లు	పనుల అంచనాల మొత్తము
1.	పురపాలక సాధారణ నిధులు	807600, 807626 & 807679	రూ.11.48 లక్షలు
2.		807637, 807667, 807690, 807727, 807733, 807739	రూ. 20.97 లక్షలు

పై పనులకు సంబంధించిన పూర్తి వివరముల కొరకు వారి e procurement market Place నందు చూడవలెను మరియు ఆఫీసు పనివేళలందు సంబంధిత అధికారులను సంప్రదించగలరు.

వరుస నెం.1
బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ చేసుకొనుటకు మొదలు తేది : 08.05.2025 : 11.00 A.M
బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ చేసుకొనుటకు చివరి తేది : 17.05.2025 : 11.00 A.M
బిడ్ డాక్యుమెంట్ స్వీకరించుటకు చివరి తేది : 17.05.2025 : 11.15 A.M
వరుస నెం.2
బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ చేసుకొనుటకు మొదలు తేది : 08.05.2025 : 11.00 A.M
బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ చేసుకొనుటకు చివరి తేది : 23.05.2025 : 11.00 A.M
బిడ్ డాక్యుమెంట్ స్వీకరించుటకు చివరి తేది : 23.05.2025 : 11.15 A.M
షరతులు: ఏ కారణము తెలుపకుండా టెండరును పాక్షికముగా కాని, పూర్తిగా కాని రద్దుపరచుటకు / నిరాకరించుటకు కమిషనరు వారికి పూర్తి అధికారములు కలవు.

సం/- కమిషనరు, మదనపల్లె పురపాలక సంఘము.

SRI VENKATESWARA EDUCATIONAL SOCIETY
North Rajupalem, Kodavaluru, SPSR Nellore,
Pin : 524 316, website : www.svcn.ac.in

WANTED STAFF

★ Applications are invited for the following position.

S.No.	Position	Department	Qualification
1	Assistant Professor	C.S.E E.C.E Physics, Chemistry, Mathematics, English	First class Post Graduate in their relevant discipline
2	Associate Professor		First class Post Graduate in their relevant discipline & Ph.D.
3	Professor		First class Post Graduate in their relevant discipline & Ph.D.
4	Accountant	Accounts	M.Com / MBA (Finance) and Tally with experience
5	Wardens (Boys/Girls)	Hostel	Degree with experienced persons
6	Security Guards	Administration	10th / Inter with experienced persons
7	Tele Callers	Administration	Degree with experienced persons
8	Receptionist	Administration	Degree with experienced persons

★ Salary will be commensurate with qualification and experience.
★ Send your resume along with scanned copies of certificates to email: careers@svcn.ac.in
★ Interview date will be intimated personally after verification

Administrative Officer

గర్భం దాల్చిన పదో తరగతి విద్యార్థిని

మదనపల్లె రూరల్ : ప్రేమ పేరుతో నయవంచనకు గురైన పదో తరగతి విద్యార్థిని గర్భం దాల్చింది. అన్నమయ్య జిల్లా మదనపల్లె పట్టణంలోని చంద్రాకాలనీకి చెందిన పదో తరగతి విద్యార్థిని(15) తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతుండగా, కుటుంబ సభ్యులు బుధవారం అర్ధరాత్రి ప్రభుత్వ జిల్లా ఆస్పత్రికి తరలించారు. అత్యవసర విభాగంలో వైద్యులు చికిత్స అందించేలోపు ఆమెకు గర్భస్రావం అయింది. ఈ విషయాన్ని గుర్తించిన వైద్యులు వెంటనే అవుట్‌పోస్ట్ పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఆస్పత్రికి చేరుకున్న టూటౌన్ పోలీసులు బాధితురాలితో మాట్లాడి, కేసు నమోదుచేస్తే న్యాయం చేస్తామని చెప్పినా వినిపించుకోలేదు. ఈ విషయం బయటకు పొక్కితే తాము ఆత్మహత్య చేసుకోవాల్సి వస్తుందంటూ విద్యార్థిని కుటుంబ సభ్యులు ఆస్పత్రిలో చికిత్స తీసుకోకుండానే వెళ్లిపోయినట్లు తెలిసింది.

సత్ఫలితాలిస్తున్న నవోదయం



సమావేశంలో మాట్లాడుతున్న ఎక్సైజ్ సూపరింటెండెంట్ మధుసూదన్‌రావు

మదనపల్లె : సారారహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన నవోదయం కార్యక్రమం సత్ఫలితాలను ఇస్తోందని ఎక్సైజ్ సూపరింటెండెంట్ మధుసూదన్‌రావు తెలిపారు. గురువారం స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ...నవోదయం కార్యక్రమం ప్రారంభించినప్పటి నుంచి సారా తయారీ, అమ్మకాలు గణనీయంగా తగ్గాయన్నారు. నవోదయం కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు 324 మందికి ఉపాధి అవకాశాలకు జిల్లా కలెక్టర్‌కు సిఫారసు చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా సారా తయారీ స్థావరాలపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. ముఖ్యంగా నారమాకులతాండా, దిగువమేకలవారిపల్లె, ఎగువమేకలవారిపల్లె, జిల్లేడుమంద, మర్రిమాకులపల్లె, ఎనుగుండం పాలెం ప్రాంతాల్లో నిరంతర నిఘా కొనసాగుతోందన్నారు. ఈ ప్రాంతాల్లో తరచూ దాడులు నిర్వహిస్తూ సారాను అరికట్టేందుకు కృషి చేస్తున్నామన్నారు. నవోదయం ప్రారంభమైనప్పటి నుంచీ ఇప్పటివరకు 153 సారా కేసులు నమోదుచేశామని, వాటిలో 131 మందిని అరెస్ట్ చేశామన్నారు. ఈ దాడుల్లో960 లీటర్ల సారా, ఆరు ద్విచక్రవాహనాలు, 580 కిలోల బెల్లం స్వాధీనం చేసుకున్నామన్నారు. 33,810 లీటర్ల సారా ఊట ధ్వంసం చేశామన్నారు. 33 లింకప్ కేసులను నమోదుచేసి, 85 మందిపై కేసు నమోదుచేస్తే, అందులో 74మందిని ఇప్పటికే అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. ఏఈఎస్ జోగేంద్ర, మదనపల్లె ఎక్సైజ్ సీఐ భీమలింగ పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE
PLOT FOR SALE
■ Daily 170 EMI 60 Sqyds 2.5 Lakhs Near Hyd International Airport near Shadnagar & 100 Sq.yds 2 Lakhs Near Gajwel 8978181683

BOREWELLS
■ బోర్ పాయింట్ చూడబడును. జై గురుదత్త K.V రమణ M.Sc geologist భూగర్భ జల పరిశోధన సెల్ : 6302328007.

WANTED
■ ప్రభుత్వ సంస్థలలో అవుట్ సోర్సింగ్ ద్వారా అటెండర్స్, రికార్డ్ అసిస్టెంట్స్, కంప్యూటర్ Op., & Pvt. Bank జాబ్స్ కలవు. A:18 to 42, Sal: 18,000 to 24,000. 96032 55559.
■ కష్టమైనా కాదు VIPఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/ పురుషులు, ఆయా, నర్సులు, వంటవారు, RMP&డాక్టర్స్ కావలెను. జీ: 15వేలు -40వేలు.ఫ్రీరూం+భోజనం.Hyd.7995365999
■ మీ ఇంటివద్దనే వుంటూ Universal కంపెనీకి వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. జీతం: 25-30వేలు వరకు సంపాదించుకోండి. అడ్రస్ వాట్సాప్ చేయండి. సెల్: 95504 67459.
■ కష్టమైనా కాదు VIPఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/ పురుషులు, ఆయా, నర్సులు, వంటవారు, RMP&డాక్టర్స్ కావలెను. జీ: 15వేలు -40వేలు.ఫ్రీరూం+భోజనం.Hyd.9182260297.
■ KK HERBAL MARKETING ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కావలె ను. కడప రోడ్డు, రాయచోటి రోడ్డు, టర్నింగ్ పాయింట్ ఆపోజిట్ సెల్ : 7013520070, 9177922933.
■ ప్రముఖ కంపెనీలో టీం లీడర్‌గా మదనపల్లి ప్రాంతంలో పనిచేయుటకు (M/F) కావలెను. Qua:ఇంటర్ ఆపైన, సంప్రదించండి సెల్: 9440351657.
■ WANTED TEACHERS 1 to 10 class for all subjects ,warden, driver helper, PET, security, watchman, hostel fecility for non local Ph : 9866300506.

గమనిక